కవర్ స్టోరీ



# HSFF
# జస్ట్ 20 మినిట్స్

HYDERABAD SHORT FILM FESTIVAL

★ నాగేశ్వరరావు తమసం
★ బాబ్జీ, సినీ దర్శకుడు

షార్ట్ ఫిల్మ్‌లను ఈ మధ్య విజిటింగ్ కార్డులతో పోలుస్తున్నారు. ఎందుకంటే... సినిమా రంగంలో అడుగు పెట్టాలనుకునేవారు జేబులో నుంచి ముందుగా ఇవే తీసి ఇస్తున్నారట!

నిజానికి షార్ట్ ఫిల్మ్ మేకర్స్ అందరూ సినిమా రంగంలోకి ఏమీ రావడం లేదనుకోండి. వీటిని హాబీగా తీసేవారున్నారు. ఈ రంగంలోనే స్థిరపడదామనుకునే వారున్నారు. ఇందులోనే సృజనాత్మకతకు చోటు ఎక్కువ ఉందనుకునే వారున్నారు.

ఎవరి కారణాలు ఏమైనా షార్ట్ ఫిల్మ్స్ తీసేవారి సంఖ్య రానాను పెరుగుతోంది. టెక్నాలజీ అందుబాటులోకి రావడం, తక్కువ పెట్టుబడితోనే సినిమా తీయగలగడం, వాటన్నిటికన్నా ప్రదర్శనకు అవకాశాలు పెరగడం, గుర్తింపుకు నోచుకోవడం... ఇవన్నీ కూడా వీటి పెరుగుదలకు కారణమే.

జూలై 3,4 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న అంతర్జాతీయ షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్ సందర్భంగా ఈ చిట్టిపొట్టి చిత్రాల విశేషాలే ఈ వారం కవర్ స్టోరీ. ఈ ఫెస్టివల్‌లో ప్రదర్శించే చిత్రాలన్నీ 20 నిమిషాలవే. వీటిలో ఫిక్షన్ సినిమాలతో పాటు డాక్యుమెంటరీలు కూడా ఉన్నాయి.